క్లుప్తంగా

దేశ ప్రముఖుల పటాలు అందజేత



పటాలు అందజేస్తున్న ఎంఈఓ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు దేశ ప్రముఖుల పటాలను మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాళ్ మంగళవారం అందజేశారు. మాట్లాడుతూ.. చదువుతోపాటు దేశ ప్రముఖులు చేసిన సేవలను వారి ఉన్నత వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ దేశభక్తి భావాలతో పాటు, జాతీయ సమైక్యత విలువలను పెంపొందించాలని కోరారు. వారం వారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మహాత్ములు, మహానుభావులు చేసిన గొప్ప సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

అటవీ కార్యాలయం ఎదుట ఆందోళన



ధర్నా చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

పాల్వంచరూరల్: బంద్రుగొండ గ్రామశివారులో రైతు ఇట్టి రత్నం రెండెకరాల పోడు భూమిలో పత్తి పంట సాగుచేశాడు. దంతలబోరు ఫారెస్టు బీట్ ఆఫీసర్ శారద పత్తి పంటను ధ్వంసం చేశారని మంగళవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట పీకిన పత్తి మొక్కలతో బాధిత రైతు కుటుంబం ఆందోళన చేశారు. ఈ మేరకు పేద రైతుల పంటలను ధ్వంసం చేసిన బీట్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని, పంట నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు డిమాండ్ చేశారు.

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి

జూలూరుపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో పీహెచ్‌సీలో ఎదుట ధర్నా నిర్వహించారు. మాట్లాడుతూ... పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు చొరవ చూపాలని కోరారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పసుపులేటి పవన్, చాపలమడుగు హర్షవర్ధన్, వంశీ, రాజేష్, గణేష్, సురేష్, వేణు, రమేష్, నాగరాజు, సంతోష్, కిరణ్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ చేయించండి..



నిరసన తెలుపుతున్న బాధితులు

సుజాతనగర్: స్టేషన్ బేతంపూడి గ్రామపంచాయతీ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల అవినీతిపై చర్య తీసుకోవాలని కోరుతూ మంగళవారం సుజాతనగర్ తహసీల్దార్ ఆఫీస్ ఎదుట పలువురు బాధితులు ధర్నా చేయగా, వారికి బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య మాట్లాడుతూ... స్టేషన్ బేతంపూడిలో డబ్బులు ముట్టజెప్పిన వారికి, అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. తక్షణమే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమల నరేంద్ర ప్రసాద్, బానోతు లక్ష్మణ్, బూరుగు సారయ్య, గరిక వెంకటనారాయణ, మామిడాల సాంబశివరావు, దొడ్డి రమేష్, బాలాజీ నాయక్, మాసిన శ్రీకాంత్, బోడ సంతోష్ పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌కు జననీరాజనం

కొత్తగూడెంఅర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం గాంధీపథం చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ చింతలచెర్వు గెర్షోము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందరరావు, విజయ, స్వరూప, జ్ఞానవినోదిని, ఎర్నస్ట్, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపకొల్లు క్రాస్ రోడ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. మహానేత వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, మాలోత్ మంగీలాల్ నాయక్, పగడాల మంజుల, దుద్దుకూరి మధుసూదన్‌రావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, మోదుగు రామకృష్ణ, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, కొదుమూరి కోటేశ్వరరావు, గోపు రామకృష్ణ, బానోత్ బాబు, చౌడం నరసింహారావు, ఆంగోత్ సైదా, చలమల నరసింహారావు, కొర్సా రమేష్, రాంశెట్టి రాంబాబు, భూక్యా అమ్మ, గుగులోత్ శ్రీను, లకావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందు: రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాల్వంచరూరల్: దివంగత సీఎం వైఎస్‌ఆర్ జయంతిని మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. గిరిజనులకు పోడుపట్టాలు, ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందించిన మహానేత వైఎస్సార్ చిరస్మరణీయుడని కొనియాడారు. ఇస్లావత్ దేవి, జగదీష్‌కుమార్, లాలు, గుగులోతు శాంతి, బానోతు తులసీరాం, గుగులోతు కిషోర్, జబరులాల్, బలరాం, మంగ్యా, నీల, రాధిక, రుక్మిణీ, బుచ్చి, తెల్లం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్‌ఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దొడ్డా డానియేల్, సుదర్శన్ కోరీ, సయ్యద్‌జానీపాషా, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, గందె సదానందం, కొండపల్లి కోటేశ్వరరావు, సయ్యద్ ఆజం, లక్ష్మణ్, గౌస్, రవిశంకర్, వత్స వెంకటేశ్వర్లు, గుడివాడ వీరభద్రం, అక్తర్, వెంకయ్య, శ్రీనివాస్, సతీష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: వైఎస్‌ఆర్ జయంతిని ఆజాద్‌నగర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్‌ఆర్ చిత్రపటం వద్ద ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు పులి సైదులు, చీమల నాగరత్నమ్మ, పాయం స్వాతి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అరెం కిరణ్, పాయం కృష్ణప్రసాద్, జానీ, ధనసరి రాజు, తాటి భిక్షం, చెన్నూరి కృష్ణ, రుద్ర రామస్వామి, ఈసం కృష్ణ, పూనెం మధు, ఆనంద్, బాలాజీ, వెంకటేశ్వర్లు, బాబూరావు, రాజయ్య, భాగ్యమ్మ, పోషం, నాగమ్మ, విజయ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: అన్ని వర్గాలకు ఆరాధ్యుడు వైఎస్‌ఆర్ అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని బస్టాండ్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బరపటి వాసుదేవరావు, బాలినేని నాగేశ్వరరావు, బాదర్ల జోషికుమార్, బద్ది కిషోర్, సాధం రామకృష్ణరావు, ఎస్ఏ.జలీల్, మహిపతి రామలింగం, కాల్వ భాస్కర్ రావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, భువన సుందర్‌రెడ్డి, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: దివంగత నేత వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి సెంటర్‌లో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈకార్యక్రమంలో జిల్లా నేత కోరం సురేందర్, మండల అధ్యక్షుడు భూక్య దేవా, నాయకులు రెడ్యానాయక్, పోశాలు, లక్ష్మయ్య, మధురెడ్డి, వీరభద్రం, సంజయ్, సర్దార్, రవి, గాంధీ, సేవ్యా, శేఖర్, సునీల్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెంఅర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు



పాల్వంచ: బస్టాండ్ సెంటర్‌లో...



జూలూరుపాడులో.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు



పాల్వంచలో...



ఇల్లెందురూరల్: ఆజాద్‌నగర్‌లో



టేకులపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పోస్టర్లు ఆవిష్కరణ

కొత్తగూడెంటౌన్: ఈ నెల 12న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దిలిప్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. మాట్లాడుతూ... అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి తక్షణమే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. బోనగిరి రవికిరణ్, దిలిప్, ఎం.అన్వేష్, శ్రీనివాస్, షబ్బీర్, మాన్‌సింగ్, నిర్మల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల మంజూరు

పాల్వంచరూరల్: బంద్రుగొండ గ్రామపంచాయతీలోని ఆదివాసీలు నివాసం ఉంటున్న కొయ్యగట్టు గ్రామానికి ప్రభుత్వ పాఠశాల మంజూరైంది. మంగళవారం మండల విద్యాశాఖాధికారి శ్రీరామ్మూర్తి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో స్కూల్ నిర్మాణానికి అవసరమైన ఇల్లు, స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులతో చర్చించారు. తాత్కాలికంగా పూరిపాకలో పాఠశాలను నిర్వహించాలని నిర్ణయించారు. వారంరోజుల్లో ఉపాధ్యాయుడిని నియమించి పాఠశాలను ప్రారంభిస్తామని తెలిపారు.

ఆకస్మిక తనిఖీ

జూలూరుపాడు: పడమటనర్సాపురం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల వసతి గృహంతోపాటు వేపలగడ్డ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టళ్లను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఏజీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సుభద్రమ్మ, వార్డెన్స్, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

జూలూరుపాడు: అంగవైకల్యంతో బాధపడుతున్న కాకర్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు పసులూరి మనోహర్‌ను మంగళవారం బీజేపీ నాయకులు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్ కుటుంబానికి సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. భూక్యా రమేష్, నిమ్మటూరి రామారావు, భూక్యా రవి, గుగులోత్ రాంబాబు, వీరభద్రం, వెంకటప్పయ్య, సతీష్‌బాబు, తిరుమలరావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

కొత్తగూడెంఅర్బన్: భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డీఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డీఈఓ వెంకటేశ్వరచారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు బి.వీరభద్రం, రామ్‌చరణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీలు ఇవ్వాలని, ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అమ్మితే చర్యలు తీసుకోవాలని కోరారు. అధిక ఫీజులపై కఠినంగా వ్యవహరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నితీష్, రాము, దక్షిక్, విశ్వ, జవహర్ పాల్గొన్నారు.

పాల్వంచ: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సుజన్ కోరారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మహేష్, కల్యాణ్ రాంబాబు, ప్రభాకర్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై 12 నుంచి సంబురాలు

ఇల్లెందురూరల్: ప్రతీ గ్రామపంచాయతీలో మహిళాశక్తి పథకంలో భాగంగా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలుపై ఈనెల 12 – 18వ తేదీ వరకు సంబురాలు ఘనంగా నిర్వహించాలని డీపీఎం సమ్మక్క సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో వృద్ధులు, సంఘాలలో లేని మహిళలను గుర్తించి సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ రూ.15వేలు మంజూరు చేస్తున్న విషయాన్ని తెలియచేయాలని చెప్పారు. ఆర్టీసీ అద్దె బస్సు ద్వారా మహిళా సంఘాలకు కలిగే లబ్ధిపై అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో ఏపీఎంలు దుర్గారావు, సుభాష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు తోౕం శారద, కార్యదర్శి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతీ మహిళ వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని టేకులపల్లి ఎంపీడీఓ బి.మల్లీశ్వరి అన్నారు. మహిళా శక్తి విజయోత్సవాలు 2025లో భాగంగా మంగళవారం టేకులపల్లి మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందిర మహిళ శక్తి పాలసీలో భాగంగా గ్రామాలలో మహిళలను కొత్త సంఘాలుగా తయారు చేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతీ గ్రూప్‌కి రూ.20 లక్షలు బ్యాంకు రుణం ఇప్పించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవికుమార్, సీసీలు సునీల్ కుమార్, నాగేశ్వరరావు, నరేష్, శ్రీలత, సావిత్రి, నాగమణి, సమ్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీపీఎం సమ్మక్క

జూలూరుపాడు: జూలూరుపాడు ఉషోదయ మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం సత్యనారాయణరాజు మాట్లాడుతూ.. ఈనెల 12 నుంచి 18 వరకు ఇందిర మహిళా శక్తి వారోత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు వివరించారు. బ్యాంకు లింకేజీ ద్వారా రూ.20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు పొందవచ్చన్నారు. చేపలు, పుట్టగొడుగుల పెంపకం, పచ్చళ్ల తయారీ, విద్యార్థులకు యూనిఫామ్ కుట్టడం వంటి కార్యక్రమాలు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో సీసీలు బండ్ల మధుసూదన్‌రావు, రామారావు, నాగేశ్వరరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమ్మెను వ్యతిరేకించి విధులకు హాజరుకండి..

సింగరేణి(కొత్తగూడెం): 9వ తేదీన జరపతలపెట్టిన రాజకీయ ప్రేరేపిత సమ్మెను వ్యతిరేకించాలని సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం బీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టోకెన్ సమ్మె రాజకీయ ప్రేరేపితమేనని, దీనిని అందరూ వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, సత్యనారాయణ, శేషసాయి, సంతోష్ నాయక్, లావుడియా నవీన్ నాయక్, అనిత, మాధురి, అశ్విని, వెంకటేష్, కొమ్మ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు వేలంపాట

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ రకాల కేసులలో పట్టుబడిన వాహనాలకు బుధవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై భాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలోపు ఆధార్ కార్డుతో వచ్చి స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకొని, వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

సమ్మెను జయప్రదం చేయండి..



సింగరేణి(కొత్తగూడెం): సమ్మెను విజయవంతం చేయాలని ప్రచారం చేస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుదామని బుధవారం జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు ఎన్.సంజీవ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని ఇల్లెందు బంగ్లోస్ తదితర ప్రాంతాలలో సమ్మె ప్రచార కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ... ప్రధాని మోదీతో పాటు, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా 252 జీఓ తీసుకొచ్చి 10 గంటల పనివిధానం అమలు చేయాలని చూస్తున్నారని దీనిని కార్మికవర్గం వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, మణెమ్మ, నాగలక్ష్మి, సంధ్య, అరుణ, రాధ, కృష్ణకుమారి, నిర్మల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు కోరాయి. మంగళవారం ఇల్లెందులో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులకు సమ్మెలో కార్మికులు పాల్గొనేలా అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. బాస శ్రీనివాసరావు, దేవరకొండ శంకర్, ఆలేటి కిరణ్, ఎస్ఏ నబీ, కృష్ణ, సారంగపాణి, రాసుద్దీన్, యాకుబ్‌షావలి, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, రాంసింగ్ పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెకు సహకరించాలని కోరతూ మండలంలోని పలు కార్మిక సంఘాల నాయకులు మంగళవారం ఎంపీడీఓ ధన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.

టేకులపల్లి: ఉద్యోగ, రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి, బోడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ, డీసీసీబీ, గ్రామీణ బ్యాంకు, పీఏసీఎస్, పోస్టాఫీసులకు వెళ్లి సమ్మె నోటీసులు అందజేశారు. దుబాకుల ప్రసాద్, భూక్యా హర్ష, ఎట్టి నరసింహారావు, రామచంద్ పాల్గొన్నారు .

అప్‌గ్రేడ్ అయ్యేనా ?

- రాత్రుళ్లు అత్యవసర వైద్య సేవలు కరువు
- ఉల్వనూరు పీహెచ్‌సీలో అంతంత మాత్రంగానే ఉద్యోగులు
- ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల బాట



ఉల్వనూరులోని గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పాల్వంచరూరల్: మారుమూల ప్రాంతంలోని ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యసేవలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఈ ఆస్పత్రి ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే వైద్య సేవలు అందిస్తున్నారు. ఆదివారం అయితే ఒక్కపూటే. నిత్యం 60 – 80 ఓపీ ఉంటుంది. 24గంటల ఆస్పత్రిగా మార్చి రాత్రివేళలో కూడా వైద్యసేవలు అందేలా చూడాలని గ్రామస్తులు, గిరిజనులు పలుమార్లు కలెక్టర్, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నారు. అయినా ఫలితం లేదు.

దూరాభారంతో ఇక్కట్లు...

ఉల్వనూరు ఆస్పత్రి పరిధిలో 46 హ్యాబిటేషన్లు, ఐదు సబ్ సెంటర్లు ఉన్నాయి. ఆస్పత్రిలో సేవలు ముగిసిన తర్వాత రాత్రులు ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు అత్యవసర చికిత్స కోసం వచ్చే గిరిజన ప్రజలకు అక్కడ వైద్యం లభించక 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాల్వంచ పట్టణానికి వచ్చి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. ఇలాంటి సమయంలో వాహనాలు దొరకక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

24గంటలు వైద్యం అన్నా...

ఉల్వనూరులోని గిరిజన ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రస్తుతం 8గంటలు మాత్రమే సేవలు అందిస్తున్నారు. అప్పటి రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ 24 గంటలు సేవలు సేవలు అందించాలని 2023 జూన్‌లో ఆదేశాలు జారీ చేశారు. జూలై 1 నుంచి 24 గంటలు అమల్లోకి వస్తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆచరణలో అమలు కావడం లేదు.


వేధిస్తున్న సిబ్బంది కొరత..

ఆస్పత్రిలో ఇద్దరు వైద్యులకుగాను ప్రస్తుతం ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మరో మహిళా డాక్టర్ డిప్యూటేషన్‌పై డీఎంహెచ్‌ఓ ఆఫీసుకు వెళ్లారు. రెగ్యులర్ ల్యాబ్ టెక్నికల్ పోస్టు భర్తీ కాకపోవడంతో దమ్మపేట నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి నిర్వహిస్తున్నారు. స్టాఫ్ నర్సులు ఇద్దరికి ఒక్కరే ఉన్నారు. మొదటి ఏఎన్ఎంలు ఐదుగురికిగాను నలుగురు, రెండో ఏఎన్ఎంలు పది మందిగాను ఎనిమిది మంది విధులు నిర్వహిస్తున్నారు. రెండు ఖాళీగా ఉండటంతో ఉన్న ఏఎన్ఎంలపై అదనపు పనిభారం పడుతోంది. ముగ్గురు సూపర్‌వైజర్లకు ఇద్దరే ఉన్నారు. సంవత్సరాల తరబడి ఈ పోస్టులు భర్తీ కాకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారు. అంబులెన్స్ సౌకర్యాన్ని ఇటీవల ఏర్పాటు చేశారు. అయితే అందుకు సిబ్బంది సక్రమంగా లేక సేవలు అందడం లేదు.

తప్పని పరిస్థితిలో ప్రైవేటుకు...

వైద్యసిబ్బంది ఖాళీలను భర్తీ చేయకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పట్టింది. నిరుపేదల వైద్యానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దిక్కు అయినప్పటికీ అరకొర వైద్యసిబ్బంది 24 గంటల వైద్యసేవలు అందించకపోవడంతో గిరిజన, గిరిజనేతర ప్రజలు, మండల కేంద్రంలోని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోంది.


24గంటలు వైద్యసేవలు అందించాలి..



ఉల్వనూరు గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్యసేవలు అందించాలని అప్పటి హెల్త్ డైరెక్టర్ ద్వారా ఉత్తర్వులు జారీ అయినా నేటికీ అమలు కావడం లేదు. రాత్రిపూట వైద్యం కోసం వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– భిక్షం, లక్ష్మీదేవిపల్లి


ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి...



ఉల్వనూరు పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి పరిధిలో అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయి. ఆపద వస్తే మండల కేంద్రమైన పాల్వంచకు వెళ్లాలంటే ప్రాణాల మీదకు వస్తోంది.

– పూనెం రమేష్, ఉల్వనూరు బంజర

ప్రతిపాదనలు పంపాం..



ఉల్వనూరులోని గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, నర్సు, ఎల్‌టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. పైనుంచి ఉత్తర్వులు రావాలి. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం.

– డాక్టర్ దేవేందర్, ఉల్వనూరు పీహెచ్‌సీ

తండాల్లో ఘనంగా సీత్లా పండుగ



ఇల్లెందురూరల్: ధర్మారం తండాలో..

గిరిజనులు సీత్లా పండుగను మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి ఆరాధ్య దేవతకు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. పశుసంపదను రక్షించాలని, పాడిపంటలు బాగుండాలని సీత్లా భవానీ మాతను వేడుకున్నారు. మేకలు, గొర్రెలు బలి ఇచ్చి వాటి పేగులపై నుంచి పశువులను దాటించారు.

– సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: హేమ్లా తండాలో..



టేకులపల్లి: లచ్చా తండాలో..



పాల్వంచరూరల్: నైవేద్యంతో వస్తున్న మహిళలు



జూలూరుపాడు: పాపకొల్లు ముత్యాలమ్మ కాలనీలో